
# మంచు మొగ్గ

– కోరం రాజబాబు



కిటికీ తలుపు తెరిచిన వెంటనే చలిగాలి రివ్వున దూసుకొచ్చింది. బయట సన్నగా కురుస్తున్న మంచు వర్షం. తెల్లారటానికి ఇంకా గంట సమయం పట్టొచ్చు. అప్పటికీ మంచు వర్షం తగ్గకపోతే అసహనానికి గురయ్యాడు రాజేంద్ర.

చూద్దాం... అనుకుంటూ మళ్లీ ముసుగు తన్నిపడుకున్నాడు. మైండ్ ఫిక్స్ అయ్యాక అనుకున్న సమయానికే మెలుకువ వచ్చేస్తుందంటారు. సరిగ్గా ఆరుగంటలకల్లా లేచి ఆతృతగా తలుపుతీశాడు రాజేంద్ర.

విస్మయం... సంతోషం... ఎగ్జయిటింగ్...!

అన్నీ ఒకే సారి అతన్ని చుట్టుముట్టడంతో ఎగిరి గంతేయాలన్నంత సంబరపడి పోయాడతను.

మంచువర్షం ఆగడంతో పద్మావతి గార్డెన్ వైపు పరుగులు తీశాడు రాజేంద్ర.

వణికిస్తున్న చలిని లెక్కచేయడం లేదతను. ఒక ప్రొఫెషనల్‌గా వేగంగా నడుస్తున్నాడు.

అరకులో పద్మావతి గార్డెన్స్ ఒక అట్రాక్షన్. పర్యాటకులకు వినోదాన్ని పంచే పంచ రంగుల స్వప్నం. రంగురంగుల పూలు సందర్శకులను ఇట్టే కట్టిపడేస్తాయి.

రాజేంద్రకు ఎప్పట్నించో ఉన్న కోరిక... మంచులో తడిసి ముద్దగా ముద్దుగా ఉన్న ఆ పూలను కెమెరాలో బంధించాలని.

ఆ గార్డెన్‌లో అడుగుపెట్టిన రాజేంద్రకు మంచుతో తడిసి భారంగా వంగిన పూలు చిందించే మనోహరం రాజేంద్రను మైమరపింప చేశాయి. ఆలస్యం చేయకుండా రకరకాల షాట్స్‌తో ఆ అందాలన్నీ కెమెరాలో బంధించాడు రాజేంద్ర.

అతని మనసిప్పుడు ప్రశాంతంగా, సంతోషంగా ఉంది. ఏదో సాధించానన్న తృప్తి అతని కళ్లలో.

బ్యాగ్ సర్ది భుజానికి వేసుకున్నాక అనుకోకుండా వెనక్కి తిరిగి చూశాడతను.

అద్భుతం...!

కనురెప్పలు మత్తుగా కొట్టుకున్నాయి.

ఆమె రాలిన పూలు ఏరుకుంటున్నట్లు లేదు. ప్రతి కదలికలోనూ హావభావాలు పలికిస్తోంది. చెట్ల మధ్య నడుస్తున్న వయ్యారి హంసలా ఉందామె.

రాజేంద్ర అడుగులు అక్కడే ఆగిపోయాయి. ఓ గిరిజన స్త్రీలో అంత అందమా?

> ఫోటోలు చూడగానే క్షణం వారిద్దరి కళ్లు మెరిశాయి. పారిపోయే ప్రయత్నం చేస్తుంటే వాళ్లను ఆపి...'మీకు తెలుసా ఈ అమ్మాయి?' అడిగాడు ఆతృతగా.
>
> తెలుసన్నట్లు తలూపారు వాళ్లు.
>
> రాజేంద్ర ఆశ ఊపిరి చూసుకుంది.
>
> 'ఆ అమ్మాయి పేరు?' గుండెల్ని బంధించి, ఊపిరి బిగబట్టి అడిగారు.

రాజేంద్ర క్షణంలోనే తేరుకున్నాడు. సర్దిన బ్యాగ్‌ను ఓపెన్‌చేసి జూమ్‌లెన్స్ ఎయిమ్ చేశాడు.

ఎన్నో అద్భుత దృశ్యాలు కెమెరాలో చిక్కుకుపోయాయి. కాసేపటికి రాజేంద్రను చూసిందామె.

సిగ్గేసిందేమో. ఒక్క క్షణంలో చెంగున గంతేసి.

పరుగులు తీసిందామె.

రాజేంద్ర మనసు చెదిరిపోయింది.

విచిత్రమేమిటంటే కెమెరాలో బంధించిన ఆమె రూపాన్ని చూడాలన్న ఆతృతలో రోజంతా నిరీక్షించి తీసుకున్న ఫోటోలనే మర్చిపోవడం.

★ ★ ★

నెగిటివ్స్ అన్నీ ప్రింట్లు వేయించాడు రాజేంద్ర. కళ్లు చెదిరే అందం కాదు ఆమెలో కన్పిస్తోంది...! కనుముక్కు తీరు కుదిరిన దృశ్యం అత్యద్భుతం నాగరికత నేర్పితే టాప్ మోడల్ అయ్యి తీరుతుంది. కాన్ఫిడెంట్‌గా మనసులోనే అనుకున్నాడు రాజేంద్ర, అనుకోకుండా తీసిన ఆ ఫోటోలు అంత గొప్పగా రావడంతో దృష్టంతా వాటిపైన నిలిపాడు రాజేంద్ర. సృష్టి భావాన్నంతా స్త్రీలో చూడటమంటే ఇదేనేమో...! రాజేంద్రలో నెమ్మదిగా రగులుకుందో చిరుకోరిక.

ఎవరా చిన్నది?

మనసును కుదిపేస్తున్న ఆశ.

ఏదో అర్థంకాని అలజడి.

అస్సలేంటది? ఎందుకీ ఆరాటం?

'ప్చ్...' ఆమెనోసారి చూడాలి.

చిన్నకోరిక చాలాపెద్దదయ్యింది.

మౌనంగా ఆలోచిస్తున్నాడు రాజేంద్ర...?

ఎంత ప్రశాంతత ఆమె ముఖంలో... ఎంత చిలిపితనం ఆమె కళ్లల్లో. ఆమెనోసారి చూడాలి...

ఉక్కిరిబిక్కిరవుతూనే ఒక నిర్ణయానికొచ్చాడు.

కళ్లెదుటే ఉన్న ఆమె ఫోటోలెవరివి? ఆ హక్కెవరిది? దాన్నెవరూ దోచుకోలేరుగా...!

మనసిప్పుడు కొద్దిగా సర్దుకొంది.

తన మనసేమిటో ఆమెకు తెలీకపోతేనేమి తనకు మాత్రం ఓ జీవిత కాలం తృప్తి.

గుండె బాధ తగ్గడంతో తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు రాజేంద్ర.

★ ★ ★

చినుకుపడుతూనే ఉంది. అరకులోయలో అది సర్వసాధారణం. చలిగాలులు ముఖాన్ని తాకుతున్నాయి.

ఎక్కడని వెతుకుతాడు తను?

అస్సలామె ఎక్కడుంటుంది?

ఆలోచనలు ఎక్కడా తెగడంలేదు.

చాలాచోట్ల అడిగాడు, ఎవ్వరూ చెప్పలేక పోవడంతో నిరాశ ముంచుకొచ్చిందతనిలో. అయినా ఆశ చావలేదు. చివరి ప్రయత్నంగా చిన్నబట్టల దుకాణం వద్ద ఆగి ఉన్న ఇద్దర మ్మాయిల్ని అడిగాడు. చేతిలో ఉన్న ఫోటోలను చూపించాడు.

ఫోటోలు చూడగానే క్షణం వారిద్దరి కళ్లు మెరిశాయి. పారిపోయే ప్రయత్నం చేస్తుంటే వాళ్లను ఆపి...' మీకు తెలుసా ఈ అమ్మాయి?' అడిగాడు ఆతృతగా.

తెలుసన్నట్లు తలూపారు వాళ్లు.

రాజేంద్ర ఆశ ఊపిరి చూసుకుంది.

'ఆ అమ్మాయి పేరు?' గుండెల్ని బంధించి, ఊపిరి బిగబట్టి అడిగారు.

"సిన్నమ్మ..." నిన్ననే పెళ్లయింది. అదిగో దూరంగా కనిపిస్తున్న ఆ గూడెంలో ఉంది అంటూ వెళ్ళిపోయారు.

రాజేంద్ర గుండె క్షణం ఆగిపోయింది. ఊపిరి అందనంత వేదన మనసంతా కమ్ము కుంది. తననెవరో అగాథంలోకి లాక్కుపోతు న్నట్లు వణికిపోయాడు.

ఆశ కరిగిపోతుంటే.

మనస్సు సర్దుకోలేకపోయింది.

చిరునవ్వులు చిందే చిరు పుష్పాన్ని ఎవరో తుంచేసిన అనుభూతితో పిచ్చిగా పరి సరాల్ని చూస్తూ ఉండిపోయాడు.

★ ★ ★

చిరుజల్లు ఆగేలాలేదు.

ఈ చిన్న చిన్న చినుకులే ప్రవాహమై తను కొట్టుకుపోతే ఎంత బావుణ్ణు. భోరున ఏడ్వాలనుందతనికి.

నెమ్మదిగా గూడెం దాటివచ్చేశాడు రాజేంద్ర. ఘాట్‌రోడ్డులో ప్రయాణం. చుట్టూ అగాథాలు, ప్రశాంతంగా నిద్దరోతున్న పచ్చని చెట్లు, విసిరేసినట్లు చిన్ని చిన్ని గుడి శెలు కనురెప్పల్ని దాటుకుంటూ కదిలిపోతు న్నాయి.

ఆలోచిస్తున్నాడు రాజేంద్ర...!

అనుకోకుండా జరిగిన సంఘటన. చాలా చిన్న సంఘటన ఏముందందులో?

ఎంతసేపు ఆలోచించినా అర్థం కాలేదత నికి.

ఎంతోమంది మోడల్స్ ఫోటోలు తీశాడ తను. ఎవరూ అతన్ని ప్రభావితం చేయలేక పోయారు.

ఏముంది ఆమెలో.

అతని మనసు మళ్లీ వెనక్కి పరుగుతీ సింది.

"ఊహు"... ఆలోచనలు భరించడం కష్టం. గుండె బరువెక్కుంటందే తప్ప ఆశ తీరదు.

అతనికి తెలుసు. అంతా చేయిదాటిపో యిందని ఒక ఫోటో పోగొట్టుకుంటే తిరిగి సంపాదించుకోవచ్చు. మనసు జారిపోతే.



అంతబాధలోనూ నవ్వొచ్చిందతనికి.

అంతా తను పెంచుకున్న ఆశేగా! మని షిగా ఆలోచించే కొద్దీ మనసుకు సర్దిచెప్పుకో వాలనిపించింది. అస్సలిద్దరిమధ్యా ఏ సంబం ధం ఉందని?

ఒక ప్రొఫెషనల్‌గా ఆలోచించడం మొద లుపెట్టాడు.'

ఆమెను చూడలేకపోతేనేం?

కళ్లెదుటే ఉన్న ఆమె ఫోటోలెవరివి? ఆ హక్కెవరిది? దాన్నెవరూ దోచుకోలేరుగా...!

మనసిప్పుడు కొద్దిగా సర్దుకొంది.

తన మనసేమిటో ఆమెకు తెలీకపోతేనేమి తనకు మాత్రం ఓ జీవితకాలం తృప్తి.

గుండె బాధ తగ్గడంతో తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు రాజేంద్ర.

★ ★ ★

చిరుజల్లు ఇంకా ఆగలేదు.

మగతనిద్దరలో ప్రకృతి. సంఘర్షణ తెర తొలగిపోయిన ఫీలింగ్‌లో అతను.

వర్షంలో తడిసిన పచ్చనిచెట్లన్నీ గువ్వలా ప్రకృతిలో ఒదిగిపోతుంటే తను మాత్రం అనుభూతుల్ని చెదిరిపోయిన ఆశల్ని మూటగట్టుకుని...

కళ్లు మూసుకున్నాడు రాజేంద్ర.

చెదిరిపోయిన ఆలోచనలన్నీ ఒక్క చోటుకు వచ్చేశాయి.

అవన్నీ...

అతనితో చెబుతున్నాయి... గుసగుసలూ పోతున్నాయి. మనస్సుకు దగ్గరగా చేరుతు న్నాయి...?

మనసులో ముద్రవేసుకున్న ఆమె అపు రూప చిత్రాలన్నీ నీవేగా అంటూ...! ●

## ముంబాయి చేసిన మేలు!

"పన్నెండేళ్లుగా ముంబయిలో వుంటున్నాను. వృత్తిపరంగా కాకపోయినా జీవితంలో ఒడిదొడుకులు ఎదుర్కోవడంలో నాకీ నగరం చాలా సాయపడింది. నేను ఎప్పుడూ జనంలోని చెడునే చూసుకుంటూ అసహ్యించుకుంటుండేవాణ్ని. కానీ అనుభవం మీద మనుషుల మనస్తత్వాలూ, జీవితాలూ చూశాను. జనంతో ఎలా ప్రవర్తించాలో నేర్చుకున్నాను. ఆ విధంగా నాకు పాఠాలు నేర్పింది ముంబయి. అందువల్ల నేను జనాన్ని ప్రేమించడమూ, సాయం చేయడమూ మానలేదు. ఈ తత్వాన్ని చివరిదాకా నాలో వుంచుకునేలా చేసుకుంటాను" అంటున్నాడు చంద్రచూడ్‌సింగ్. సినిమాల్లో లేకపోయినా పాఠాలైతే నేర్చుకుంటున్నాడు. పోనీలెండి!